క్రీస్తు బోధనలు అనుసరణీయం

- ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- చర్చిల్లో ప్రత్యేక పార్థనలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు
- కేక్ కట్ చేసి సంబురాలు

బడంగ్‌పేట : ఆల్మాస్‌గూడలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఎల్బీనగర్: క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

బడంగ్‌పేట, డిసెంబర్ 25 : మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో, తుక్కుగూడ మున్సిపాలిటీలోని వివిధ డివిజన్లలలో, మీర్‌పేట, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి యేసుప్రభువు పాటలు పాడి, నాటికలు వేశారు. పాస్టర్లు యేసు జీవిత చరిత్రను భక్తులకు వివరించారు.

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆల్మాస్‌గూడ వినాయక హిల్స్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పీ. సబితాఇంద్రారెడ్డి, కార్పొరేటర్ బోయపల్లి దీపికాశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. లిలీపురం గ్రామంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుప్రభువు మానవాళికి చేసిన సేవలను ఆమె కొనియాడారు. ప్రతి ఒక్కరూ యేసు చూపిన మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్ భీమిడి స్వప్నా జంగారెడ్డి, కామశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గాదె థామస్‌రెడ్డి, సిల్లారెడ్డి, విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

ఎల్బీనగర్ : ఎల్బీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సోదరులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రైస్తవులంతా క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ఏవానందం, బెంజిమన్, జోసఫ్, జైపాల్, జేమ్స్, కేదారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు మండలంలో..

కందుకూరు : మండలంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చర్చిలను అందంగా అలంకరించి రంగురంగుల లైట్లను అమర్చారు. క్రిస్టియన్లు తమ ఇంటిపై స్టార్ గుర్తులను పెట్టుకొని కొత్త దుస్తులు ధరించి చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్‌లను కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. మండల కేంద్రంతో పాటు లేమూరు, రాచులూరు. నేదునూరు, జైత్వారం, బాచుపల్లి, గుమ్మడవెల్లి, గూడూరు, మీర్‌ఖాన్‌పేట్, మాదాపూర్ తదితర గ్రామ చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. కందుకూరులో ఎమ్మార్పీస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్దన రింహ, డైరెక్టర్ ఆనంద్, ఎస్సై సైదులు, సీపీఐ మండల సభ్యులు చందు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పాస్టర్ రాబర్ట్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జంగయ్య, శ్యామ్, నర్సింహ, రాములు, క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మన్సూరాబాద్‌లో..

మన్సూరాబాద్: డివిజన్ పరిధిలోని శైలజా పూరికాలనీలో బుధవారం పాస్టర్ బత్తుల మోజెశ్, బత్తుల దుర్గారావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలకు ఘనంగా జరుపుకున్నారు. హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డ సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. నాంపల్లి రామేశ్వర్, రంగా రెడ్డి, శ్రావణ్, క్రైస్తవులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో..

ఆర్కేపురం : శాంతి, ప్రేమ క్రీస్తు సందేశమని తెలంగాణ బాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేర బాలకిషన్ అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా సరూర్‌నగర్ డివిజన్‌లోని హోలీ లార్డ్ చర్చి, క్రీస్తు సంఘం చర్చిల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లోక రక్షణకు క్రీస్తు జన్మించారని, తోటి వారి పట్ల దయ, ప్రేమ గుణం కలిగి ఉండాలన్నారు. పాస్టర్లు రెవరెండర్ పాల్‌రాజ్, దేవ కృపానందం, క్రైస్తవులు పాల్గొన్నారు.

క్రీస్తు శాంతి మార్గాన్ని అనుసరించాలి

మలక్‌పేట : ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గాన్ని అనుసరిస్తూ ప్రతిఒక్కరూ ప్రపంచ శాంతికి పాటుపడాలని బేతనీయ బాప్టిస్టు చర్చి సంఘకాపరి,పాస్టర్ రెవరెండ్ సామ్యేల్ బాబు బైరపోగు అన్నారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం కృష్ణ తులసీనగర్‌లోని బేతనీయ బాప్టిస్టు చర్చిలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ భక్తులకు క్రిస్మస్ సందేశం ఇచ్చారు. ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని, ఏసు ప్రభు లోకానికి రావడానికి గల కారణాలను వివరించారు. ఏసుప్రభు కలువరి శిలువపై చిందించిన రక్తంతో సకల మానవాళి పాపాలు కడిగివేయబడ్డాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ కాపరులు షీలా డోరతి, ప్రియాంక, సుధీర్, సునిల్, మాధ్యూ, శిల్పా తదితరులు పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్టు చర్చిలో..

దిల్‌సుఖ్‌నగర్‌లోని బాప్టిస్టు చర్చిలో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు రెవరెండ్ శంతకుమార్, రెవరెండ్ బోడ సాలమన్ భక్తులకు క్రిస్మస్ సందేశాన్నిచ్చారు. కార్యక్రమంలో చర్చికమిటీ అధ్యక్షుడు లూకానంద రావు, కార్యదర్శి వినోద్, కోశాధికారి ఇందర్‌జీ, ఎడిఫస్ చైర్మన్ ప్రసాద్ పాల్గొన్నారు.

క్రిస్టయన్ లైఫ్ సెంటర్ చర్చిలో..

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని లక్ష్మీనగర్‌లోని క్రిష్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో సంఘకాపరి, పాస్టర్ ప్రభుచరణ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు కేక్‌ను కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్ ఇమ్మాన్యూయేల్, జాన్, కిరణ్, ప్రభు ఏసుబాబు, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా బెత్లహం మిన్నోనైట్ బ్రెత్రెన్ చర్చిలో సంఘకాపరి, చైర్మన్ రెవరెండ్ డాక్టర్ పి. మెన్నోజోయెల్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో బ్రదర్ దేవసహాయం, బ్రదర్ ఎంజే ప్రభుదాస్, మాణిక్యం, బీడీ సామ్యేల్, డాక్టర్ జేజేబీ విజయ్‌వర్ధన్, రెవరెండ్ డాక్టర్ జార్జ్, సిస్టర్ రీనా ఫ్లోరెన్స్‌యేసు, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

కందుకూరు చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎస్సై సైదులు, పాస్టర్ రాబర్ట్ తదితరులు

బడంగ్‌పేట : వినాయక హిల్స్‌లో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ దీపికాశేఖర్‌రెడ్డి, చిన్నారులు

మలక్‌పేట : మెన్నో జోయెల్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న రెవరెండ్ డాక్టర్ పి. మెన్నో జోయెల్, తదితరులు

మన్సూరాబాద్ : శైలజాపూరికాలనీలో పేదలకు దుస్తులు అందజేస్తున్న హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ

మలక్‌పేట : కృష్ణతులసీనగర్ బేతనీయ బాప్టిస్టు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ సామ్యేల్‌బాబు, భక్తులు

ఆర్కేపురం : క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బేర బాలకిషన్

గుడిసెవాసుల ఇబ్బందులను తొలగిస్తా..

- యాకుత్‌పురా ఎమ్మెల్యే మిరాజ్ హుస్సేన్



సింగరేణికాలనీ గుడిసెవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మిరాజ్ హుస్సేన్ తదితరులు

సైదాబాద్, డిసెంబర్ 25 : సింగరేణి కాలనీ గుడిసె వాసుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని యాకుత్‌పురా ఎమ్మెల్యే మిరాజ్ హుస్సేన్ అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణికాలనీ గుడిసె వాసులు బుధవారం క్యాంపు కార్యాయలంలో ఎమ్మెల్యేను కలిశారు. స్థానికంగా తాము తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు సరిగ్గాలేక అవస్థలు పడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందటంలేదని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే మిరాజ్ హుసేన్ గుడిసెవాసుల తాగునీటి కష్టాలను తొలగించేందుకు ట్యాంకర్ల సంఖ్యను పెంచనున్నట్లు తెలిపారు. అదే విధంగా రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తానన్నారు.

త్వరలోనే సింగరేణికాలనీలో అధికారులతో కలిసి పర్యటిస్తానని ఎమ్మెల్యే కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఫయాజ్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తా..: ఎమ్మెల్యే కృష్ణారావు

బేగంపేట్, డిసెంబర్ 25: బేగంపేట్ డివిజన్‌లో ట్రాఫిక్ పోలీసులు విధిస్తున్న ఆంక్షల వల్ల తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని చిరు వ్యాపారులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని వారు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో బుధవారం ఆయన వారితో కలిసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి ఇబ్బందులను వివరించారు. పోలీసు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కృష్ణారావు హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో యజ్ఞ మహోత్సవాలు

హోమం చేస్తున్న వేద పండితులు, పాల్గొన్న భక్తులు

మన్సూరాబాద్, డిసెంబర్ 25: వైదిక విజ్ఞాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్ జనప్రియ ఎన్‌క్లేవ్ పార్కులో రుగ్వేద, యజుర్వేద, సామవేద హవన సహిత గజేంద్రమోక్ష ప్రవచన పాంచాహ్నిక జ్ఞాన యజ్ఞ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. బుధవారం రెండో రోజు వైదిక విజ్ఞాన ట్రస్ట్ వ్యవస్థాపకుడు వాడ్రేవు శ్రీనివాస్‌రావు, ధర్మరక్ష సంస్థ వ్యవస్థాపకుడు చిట్టి హనుమత్ శాస్త్రి పర్యవేక్షణలో సుదర్శన హోమం నిర్వహించారు. వేద హవనము అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ దంపతులతోపాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఈ యజ్ఞ మహోత్సవాలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఆహ్వానించినట్లు ట్రస్టు, జనప్రియ ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

సంపూర్ణ కంఠస్థ ఋగ్వేద పారాయణం

సంపూర్ణ కంఠస్థ ఋగ్వేద ఘన పారాయణం చేస్తున్న విద్యార్థి ఆదిత్య జోషి

బడంగ్‌పేట, డిసెంబర్ 25 : మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడ గాయిత్రీనగర్‌లో ఋగ్వేదాన్ని పూర్తి చేసుకున్న విద్యార్థి ఆదిత్య జోషి సంపూర్ణ కంఠస్థ ఋగ్వేద ఘన పారాయణం చేశారు. బ్రహ్మశ్రీ చింతలపల్లి ఉమాశంకర ఘనాపాఠి 20 ఏండ్ల క్రితం అనేక మంది విద్యార్థులకు శ్రీ శారదాంబ వేద విద్యాలయంను స్థాపించి ఋగ్వేదములు బోధిస్తున్నారు. ఈ పాఠశాలలో ఋగ్వేద ఘనాంతమును పూర్తి చేసుకున్న అదిత్య జోషి విద్యార్థి సంపూర్ణ కంఠస్థ ఋగ్వేద ఘన పారాయణం చేశారు. వేద పాఠశాలను ప్రోత్సహిస్తున్న వేద విద్యావ్యాప్తికి కృషి చేసి ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వేద విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికతో ముందుకుసాగాలి

విద్యార్థినులకు డిగ్రీ పట్టాలు అందజేస్తున్న శివాని మహిళా కళాశాల చైర్మన్ రాంరెడ్డి, సుదర్శన్‌రెడ్డి

ఆర్కేపురం, డిసెంబర్ 25 : విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగాలని కొత్తపేట శివాని మహిళా కళాశాల చైర్మన్ డాక్టర్ పీ.రాంరెడ్డి, కరస్పాండెంట్, సెక్రటరీ వేదిరె సుదర్శన్ రెడ్డి అన్నారు. కొత్తపేటలోని శివాని మహిళా కళాశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళాశాల దశ విద్యార్థులకు ఎంతో కీలకమన్నారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ విద్యపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. తమ కళాశాల విద్యార్థినులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఎంపికవుతున్నారని చెప్పారు. విద్యార్థినులు ఒక లక్ష్యాన్ని ఏర్పచుకొని జీవితంలో ముందుకుసాగాలని సూచించారు. అనంతరం విద్యార్థినులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనిత పాల్గొన్నారు.

మాదన్నపేట గోశాలలో ఘనంగా పూజలు

సైదాబాద్, డిసెంబర్ 25 : మాదన్నపేట మార్కెట్‌లోని గోశాలలో బుధవారం శ్రీకృష్ణుడి అభిషేకం, నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా జరిగింది. అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధి ప్రేమరతన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేసి ఆచరించేలా కృషి చేయడమే తమ లక్ష్యమన్నారు. హరేరామ, హరేకృష్ణ మంత్రాన్ని ప్రతి ఒక్కరూ జపించాలన్నారు.

కార్యక్రమంలో గోశాల ప్రతినిధులు సహా దేవ్‌యాదవ్, ఉగాది మహేశ్, నిరంజన్‌యాదవ్, శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, వరుణ్, పండిత్, యుగంధర్, జనార్దన్, అనిల్‌యాదవ్, వెంకటేశ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'రెడీ టు సర్వ్' ఆధ్వర్యంలో అన్నదానం

ఓల్డేజ్ హోమ్‌లో అన్నదానం చేస్తున్న నరసింహా, పెద్ది శంకర్

ఆర్కేపురం,డిసెంబర్ 25 : ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్ అన్నారు. బుధవారం నరసింహ అనురాధ కుమారుడు శరత్‌వంశీ జయంతి సందర్భంగా ఓల్డ్ ఏజ్ హోమ్‌లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో విజయ్ భాస్కర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఆవశ్యం

మన్సూరాబాద్, డిసెంబర్ 25: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి జడ్జెస్‌కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వనస్థలిపురం ఎస్‌హెచ్ఓ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయన్నారు. చోరీలు, శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నమైనప్పుడు నిందితులను గుర్తించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, కాలనీవాసులు కరుణాకర్‌రెడ్డి, యాదగిరేంధర్‌రావు, నాయకులు టంగుటూరి నాగరాజు, నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నండూరి సుమిత్ర సేవలు మరువలేనివి..

సుమిత్ర సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఎస్.వీరయ్య

హయత్‌నగర్, డిసెంబర్ 25 : పార్టీకి నండూరి సుమిత్ర చేసిన సేవలు మరువలేనివని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.వీరయ్య కొనియాడారు. బుధవారం నండూరి సుమిత్ర సంస్మరణ సభ హయత్‌నగర్ డివిజన్ ద్వారకామయినగర్‌లోని గ్రీన్ మెండోస్ కాంప్లెక్స్‌లో జరగింది. ముఖ్యఅతిథిగా ఎస్. వీరయ్య పాల్గొని మాట్లాడుతూ.. నండూరి ప్రసాదరావు ఉద్యమాన్ని నడుపుతున్న సమయంలో ఆమె కీలక భూమిక పోషించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింగ్‌రావు, జాన్‌వెస్లీ, సీఐటీయూ రాష్ట్ర నాయకుడు భూపాల్, సీపీఎం నాయకుడు పగడాల యాదయ్య, రమ, ఈశ్వరరావు, ప్రసాద్, చంద్ర మోహన్, నర్సిరెడ్డి, రుద్రకుమార్, వెంకన్న, ఎల్లయ్య, కృష్ణయ్య, కృష్ణారెడ్డి, ఎం.వీరయ్య, మల్లేశం పాల్గొన్నారు.

అప్పులు తెచ్చి అభివృద్ధి చేశాము..

పెండింగ్ బిల్లులు చెల్లించండి మహాప్రభో..!

- అభివృద్ధి పనుల బిల్లులు నేటికీ చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం
- ఆందోళనలో మాజీ సర్పంచ్‌లు

అన్నోజిగూడ గ్రామ పంచాయ కార్యాలయం

కందుకూరు, డిసెంబర్ 25 : పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచ్‌లు పోరుబాట పట్టినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో పలు అభివృద్ధి పనుల నిమిత్తం ప్రొసిడింగ్‌లు ఇచ్చి నిధులను కూడా కేటాయించింది. దీంతో అప్పటి సర్పంచ్‌లు పల్లెల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు తదితర పనులను చేపట్టారు. అయితే అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రభుత్వం నిధుల విడుదలను పూర్తిగా నిలిపివేసింది. గ్రామపంచాయతీల్లో నిధులు ఉన్నా ఎలాంటి చెల్లింపులు చేయవద్దని ట్రెజరీలకు ఆదేశాలు జారీ చేసింది. దాంతో తాము చేపట్టిన పనులకు బిల్లులు ఇవ్వాలని మాజీ సర్పంచ్‌లు ఆందోళన బాట పట్టారు. పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. అయినప్పటికీ వారి గోడు ఎవరికీ పట్టడం లేదు. అప్పులు చేసి, బంగారాన్ని తనఖా పెట్టి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని, ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, లేకుంటే తాము తామంతా రోడ్డున పడుతామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

అప్పులు చేసి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాను. గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే తపనతో తెలిసిన వ్యక్తుల వద్ద, బంగారాన్ని బ్యాంకులో తనఖా పెట్టి డబ్బులు తీసుకవచ్చా. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని పలుమార్లు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులతోపాటు ప్రతిపక్ష నాయకులకు వినతిపత్రాలు అందజేశాం. అయినా ఫలితం కన్పించడంలేదు. ఆందోళనకు దిగితే అరెస్టులు చేస్తున్నారు. ఇదేక్కడి న్యాయం. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి.

సాధ మల్లారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ కార్యదర్శి.

అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టాను..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక పనులకు ప్రొసిడింగ్‌లు అందాయి. ప్రభు త్వం అందజేసిన ప్రొసిడింగ్‌లతో అభివృద్ధి పనులు చేపట్టాను. మాది గిరిజన తండా చిన్న గ్రామపంచాయతీ. కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి పెండింగ్ బిల్లులను చెల్లించడం లేదు. ఇప్పటికైనా స్పందించి పెండింగ్ బిల్లులను చెల్లించి ఆదుకోవాలి

రజితాప్రవీణ్‌నాయక్, మాజీ సర్పంచ్, సార్లపల్లి

కన్నులపండువగా అయ్యప్ప పడిపూజ

బడంగ్‌పేటలో అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

కందుకూరు, డిసెంబర్ 25 : మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలోని నిఖిల్ చేతన కేంద్రంలో బుధవారం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. గురూజీ అనిల్ కుమార్ జోషి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామిని

అత్యంత సుందరంగా అలంకరించి, పూజలు, హోమాలు, అభిషేకాలు చేశారు. మాలధారుల అయ్యప్ప పాటలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. పూజల్లో అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

బడంగ్‌పేట : బడంగ్‌పేటలో అయ్యప్ప మాలధారులు నిర్వహించిన మహాపడి పూజలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి

సైదాబాద్ : నాగార్జున కాలనీ కమాన్ వద్ద వాజ్‌పేయికి నివాళి అర్పిస్తున్న నాయకులు

కందుకూరులో రక్తదానం చేస్తున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి

సైదాబాద్, డిసెంబర్ 25 : మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతిని పురస్కరించుకొని బుధవారం ఐఎస్ సదన్ డివిజన్ నాగార్జునకాలనీ కమాన్ వద్ద వాజ్‌పేయి చిత్ర పటానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్, బీజేపీ యాకుత్‌పురా నియోజకవర్గ ఇన్‌చార్జి వీరేంద్రబాబు, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నె శ్రీను, రేణుకమూదిరాజ్, అమర్‌నాథ్‌రెడ్డి, రమాదేవి, సరిత, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు బియ్యం పంపిణీ

మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి పురస్కరించుకొని బుధవారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి పారిశుధ్య కార్మికులకు బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త కాపు రవీందర్‌రెడ్డి, హరిగౌడ్, సహదేవ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, దినేశ్ గౌలికర్, కోళ్ల గోపి, అరవింద్, వినోద్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు బియ్యం అందజేస్తున్న కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి

వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకోవాలి

కందుకూరు : దివంగత మాజీ ప్రధాని, అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని మండలకేంద్రంలో బుధవారం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. వాజ్‌పేయ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ఎల్లమటి దేవేందర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ మహేందర్‌కుమార్‌రెడ్డి, మండల కోశాధికారి వెంకటేశ్వర్లుగుప్తా, అంజయ్య, జంగారెడ్డి, మహేందర్, మల్లేశ్, మాజీ సర్పంచ్‌లు మల్లారెడ్డి, భిక్షపతి, అంజిరెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతోనే ఆరోగ్య తెలంగాణ సాధ్యం